

# సూర్య
నిజామాబాద్ | కామారెడ్డి



శనివారం,ఆగస్టు 06, 2022


## పెద్ద మల్లారెడ్డి దేవేంద్రుని గుట్టపై హరితహారం



**బిక్కనూర్, సూర్య:**
మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ శివారులో గల దేవేంద్రుని గుట్టపై ఏర్పాటుచేసిన బృహస్పతి ప్రకృతి వనంలో శుక్రవారం ఎంపీటీసీ కోడూరి సాయ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదేశాల మేరకు మొక్కలు నాటడం జరిగిందని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్స్ రాజు, కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి



**బిక్కనూర్, సూర్య:**
బిక్కనూరు: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఎంపీపీ గాల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక బి సి బాలుర వసతి గృహంలో విద్యార్థులకు నోటు పుస్తకాల తో పాటు యూనిఫామ్స్, క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం విద్య అభివృద్ధికి అధిక నిధులు కేటాయించిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యంతో పాటు సకల వసతులు కల్పించిందని, విద్యార్థులు చక్కగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ తునికి వేణు, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి,రైతుబంధు మండల కన్వీనర్ రామచంద్రం,జెడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్,ఎంపీటీసీ సువర్ణ ప్రభాకర్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబాల్ల మల్లేశం, బీసీ వెల్ఫేర్ అధికారిణి సునీత, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు దోమల మందు పిచికారి

**బిక్కనూర్, సూర్య:**
బిక్కనూర్ :మండలంలోని జంగంపల్లి గ్రామంలో గత 20 రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల గ్రామంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ నర్సింలు యాదవ్ తెలిపారు.ఇందులో భాగంగా మలేరియా డెంగ్యూ వ్యాధుల వ్యాప్తికి కారణమైన దోమల నివారణకు దోమల మందును గ్రామంలోని అన్ని ప్రధాన వీధులలో, మురికి కాలువలలో పిచికారి చేయించడం జరిగిందని గ్రామ పంచాయతీ సెక్రెటరీ గుడిసె బాబు తెలిపారు. ప్రజలు తమ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బూస్టర్ టీకాల పరిశీలించిన ఎంపీవో

**బిక్కనూర్, సూర్య:**
బిక్కనూరు: మండలంలోని సిద్ధ రామేశ్వర్ నగర్ గ్రామంలో శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో వైద్య సిబ్బంది అందజేస్తున్న బూస్టర్ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీవో ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ బూస్టర్ టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సాయి సింధు, గ్రామ సర్పంచ్ జనగామ శ్రీనివాస్,పిహెచ్ఎన్ జనాబాయి, ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

**గుర్జకుంట గ్రామంలో..**
మండలంలోని గుర్జకుంట గ్రామంలో శుక్రవారం బూస్టర్ టీకాలను గ్రామ సర్పంచ్ కందడి మనోహర రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరస్ మహమ్మారి నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న మూడవ విడత టీకాలను అర్హులైనవారు తీసుకోవాలని వారు



సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రవీణ్ కుమార్, మండల వైద్యాధికారి సాయి సింధు, పంచాయతీ కార్యదర్శి రేణుక, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దక్షిణ ప్రాంగణంలో విద్యార్థులకు, అధ్యాపకులకు కరొనా నిర్ధారణ పరీక్షలు



**బిక్కనూర్, సూర్య:**
బిక్కనూరు: తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణంలో ఇద్దరు విద్యార్థులకు కరొనా పాజిటివ్ నిర్ధారణ కాగా అప్రమత్తమైన సౌత్ క్యాంపస్ సిబ్బంది వైద్య సిబ్బందికి తెలపడంతో, వైద్య సిబ్బంది సౌత్ క్యాంపస్ లో శుక్రవారం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థులకు, అధ్యాపకులకు కరొనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 87 మంది విద్యార్థులకు అధ్యాపకులకు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది దక్షిణ ప్రాంగణ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బూస్టర్ డోస్ వల్ల అపోహాలు పెట్టుకోవద్దు

**నాగిరెడ్డిపేట్ సూర్య**



కోవిడ్ 19 వ్యాక్సిన్ తీసుకున్న ప్రతి ఒక్కరు బూస్టర్ డోస్ తీసుకోవాలని ఎంపీడీవో రఘు,మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండలంలోని బొల్లారం, తాండాం, బంజారాతండా, గ్రామాలలో బూస్టర్ డోస్ ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరాలను వారు పర్యవేక్షించి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో బూస్టర్ డోస్ తీసుకొననివారి వివరాలు సేకరించి ప్రతి ఒక్కరూ బూస్టర్ డోస్ తీసుకునేటట్లు చూడాలని తెలిపారు.ప్రజలు కరోనా నిర్మూలనకు తమ వంతుబాధ్యతగా ముందుకు వచ్చి బూస్ట్ టీకాలు తీసుకోవాలని కోరారు.టీకాల పట్ల ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు బాల్రాజ్,మమత,సంతోష్ కుమార్, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## నిరుపేద యువతికి పుస్తె, మట్టెల బహూకరణ



**బిక్కనూర్, సూర్య:**
బిక్కనూర్: మండల కేంద్రానికి చెందిన ద్యాపా యశోద కూతురు రజని వివాహం శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. నిరుపేద అయిన యువతి వివాహానికి జిల్లా మున్నూరు కాపు సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్మిరెడ్డి నారాయణ పుస్తె మట్టెలు వితరణ చేశారు. ఈ సందర్భంగా యువతి కుటుంబ సభ్యులు పుస్తె మట్టెలు వితరణ చేసిన కొమ్మిరెడ్డి నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ ప్రతినిధులు కల్లూరి సిద్ధరాములు, సరస్వతి ప్రభాకర్, సరస్వతి రామచంద్రం, ఆకుల రవి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతాలు

**బిక్కనూర్, సూర్య:**



బిక్కనూరు:వరాలు ఇచ్చే తల్లి వరలక్ష్మి అంటూ మహిళలు శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రావణమాస శుక్రవారం పురస్కరించుకుని మహిళలు ప్రతి ఇంట్లో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు లక్ష్మీ దేవి ఫోటోలు ప్రతిష్టించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి వివిధ రకాల నైవేద్యాలు తయారుచేసి సమర్పించారు. కోరిన కోరికలు నెరవేర్చాలని అంటూ అమ్మవారిని ఈ సందర్భంగా మహిళలు వేడుకొని మొక్కులు తీర్చుకున్నారు. పూజల అనంతరం ఇతర మహిళలకు అమ్మవారి నైవేద్యాలు సమర్పించారు ప్రతి ఇంట్లో మహిళలు వరలక్ష్మీ వ్రతాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు వరలక్ష్మీ వ్రతం ని పురస్కరించుకుని మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టారు పూజల అనంతరం ఇంట్లో ఉన్న పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు.

# శిశుమందిర్ పాఠశాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతం

బాన్సువాడ, ఆగస్టు 5(సూర్య):



బాన్సువాడ పట్టణకేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీషుమీడియం పాఠశాలలో శుక్రవారం నాడు సామూహిక వరలక్ష్మీ వ్రతం కార్యక్రమం నిర్వ హించారు. ఈసందర్భంగా బాన్సువాడ పట్టణానికి చెందిన 50 మంది మహి ళలు, పాఠశాల విద్యార్థులు, ఆచార్య బృందం సంయుక్తంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన పీఠంపై డాక్టర్ తుకారాం దంపతులు కూర్చుని వరలక్ష్మీమాతకు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా పూజారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో వ్రతం ఘనంగా నిర్వహించారు.

# మైలారంలో బూస్టర్ టీకాలు



నసురుల్లాబాద్, ఆగస్టు 5(సూర్య):

నసురుల్లాబాద్ మండలంలోని మైలారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామంలో అర్హులైన వారందరికి వైద్యసిబ్బంది బూస్టర్ టీకాలను శుక్రవారం వేశారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ యశోద మహేంధర్ బూస్టర్ టీకా తీసుకున్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన టీకా తీసుకోవాలని కోరారు. కరోనా నిర్మూళనలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. అదేవిధంగా గ్రామసర్పంచ్ యశోద మహేంధర్ బూస్టర్ టీకా తీసుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఇందల్వాయి, సూర్య

సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా సబ్ డివిజన్ కార్యదర్శి సాయగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందలవాయి మండల సూర్య ఇందల్వాయి మండల కేంద్రంలో వీఆర్ఏల 12వ రోజు దీక్ష శిబిరాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూలి లిముఖ్యమంత్రి కెసిఆర్ గారు 9/09/2020 వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేస్తామని వారికి ప్రత్యేక జీవోను ఇచ్చిలి లిపదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారని అన్నారు వీఆర్ఏల సమస్యలను పరిష్కరించడంలో కెసిఆర్ నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ముఖ్యమంత్రి హామీ ప్రకారం వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని, అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతి కలిగించాలని, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగ అవకాశం, పెన్షన్ సౌకర్యం కల్పించాలని వారి డిమాండ్లు న్యాయబద్ధంగా ఉన్నాయని వారి యొక్క సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింప చేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా డివిజన్ నాయకులు మురళి కిషన్ వీఆర్ఏలు సాయన్న చరణ్ కిషన్ గంగాధర్ సాయిలు పాల్గొన్నారు.



# రోడ్డు మరమ్మతులు, బస్టాండ్ నిర్మాణం జరిగేనా..?

కోటగిరి, సూర్య

కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నూతన బస్టాండు మరియు గుంతలుగా ఏర్పడిన రోడ్డు మరమ్మతులు ఇప్పటికైనా తొందరలో జరిగేనా అని సిపిఐ మండల కార్యదర్శి విట్టల్ గౌడ్ ప్రజా ప్రతినిధులను అధికారులను ప్రశ్నించినారు ఈ సందర్భంగా తాను శుక్రవారం రోజున తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ కోటగిరి నుండి కొత్తపల్లి గ్రామం మధ్యలో గవర్నమెంట్ హాస్పిటల్ వెనకాల గుంతలుగా మారిన రోడ్డు వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, నిత్యం ఈ రోడ్డు పై నుండి పాలిటెక్నికల్ కాలేజీ విద్యార్థులు గురుకుల పాఠశాల విద్యార్థులు మార్కెట్ కమిటీ రైతులు మరియు కొత్తపల్లి బస్వాపూర్ ఎక్లాస్పూర్ సుద్దులం ప్రజలు నిత్యం కోటగిరి మండలం కేంద్రానికి వివిధ పనుల మీద ఆటో ల పైన వస్తున్నారని ఈ గుంతల రోడ్లపై ఆటోలు బోల్తా పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఈ గుంతలు రోడ్డు వలన రాకపోకలు నిలిచిపోయి ఉన్నాయని, కోటగిరి నాలుగు గ్రామాల ప్రజలు మరియు బీసీ కాలనీ ప్రజలు ఆ రోడ్డు పై నుండే వెళ్లడం జరుగుతుందని, వెంటనే గుంతల పూడ్చి రోడ్డును మరమ్మతులు చేపట్టి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని అలాగే. కోటగిరి ప్రజలకు అనుకూలంగా నూతన బస్టాండు



ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని కోటగిరి తాసిల్దార్ గారికి సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది లేనియెడల దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో నల్ల గంగాధర్, గుడాల రాములు , రాజు ,నీలిదత్తు ,సున్నం శరత్ ,భరత్ గుడాల శివరాజ్ కప్ప హనుమాన్లు పండరి, తిరుపతి ,దాసరి విట్టల్ ,కన్నా, చేరుకు తోట సాయిలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

కామారెడ్డి ప్రతినిధి సూర్య

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని బి.డి.ఎస్.ఎఫ్.రాష్ట్ర అధ్యక్షులు ఎల్.ఎన్.ఆజాద్ అన్నారు. కామారెడ్డి జిల్లా బి.డి.ఎస్.ఎఫ్. కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఎల్.ఎన్.ఆజాద్,రాష్ట్ర కార్యదర్శి జి.వి.ఎం.విఠల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎల్. ఎన్.ఆజాద్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ విద్యార్థులకు చదువును దూరం చేసే కుట్ర పన్నుతుందన్నారు. ఇందులో భాగంగానే ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులు ఇచ్చి ప్రభుత్వ యూనివర్సిటీలను మూసివేసే కుట్ర కేసీఆర్ ప్రభుత్వం చేస్తుందన్నారు. అందులో భాగంగానే స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ పై చదువుకునే విద్యార్థులకు స్కాలర్షిప్స్ విడుదల చేయకుండా వారిని పై చదువులకు వెళ్లనీయకుండా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3500 పై కోట్ల రూపాయల స్కాలర్షిప్,రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉందన్నారు. కరోనా పేరుతో 5000 కు పైగా వచ్చే స్కాలర్షిప్ 2500 వరకు తగ్గించడం సిగ్గుచేటన్నారు. రవాణా చార్జీలు, పరీక్ష ఫీజులు, అడ్మిషన్ ఫీజులు దృష్టిలో ఉంచుకుని స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ పెంచాల్సిన ప్రభుత్వం ఉన్నవాటిని తగ్గించడం హేయమైన చర్య అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడితే విద్యా వ్యవస్థను ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని చెప్పిన కేసీఆర్ నేడు విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రైవేటైజేషన్ చేస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ తన అనుచరులకు ఇష్టానుసారంగా




యూనివర్సిటీలను,విద్యాసంస్థలను ఎలాంటి సౌకర్యాలు లేకుండా, కనీస అవగాహన వారిని పెట్టి తప్పుడు పత్రాలతో అనుమతులిస్తూ విద్యను వ్యాపార కేంద్రంగా మార్చారన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ,రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు .లేనియెడల బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేసి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి జి. వి. ఎం. విఠల్, జిల్లా అధ్యక్షులు ఎంపీ. స్టాలిన్, కార్యదర్శి డి. నరేందర్, జాయింట్ సెక్రెటరీ భాస్కర్, ఉపాధ్యక్షులు సుదర్శన్, పట్టణ ఇంచార్జ్ వంశీ ,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.


# ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

కామారెడ్డి ప్రతినిధి సూర్య



పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని బి.డి.ఎస్.ఎఫ్.రాష్ట్ర అధ్యక్షులు ఎల్.ఎన్.ఆజాద్ అన్నారు. కామారెడ్డి జిల్లా బి.డి.ఎస్.ఎఫ్. కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఎల్.ఎన్.ఆజాద్,రాష్ట్ర కార్యదర్శి జి.వి.ఎం.విఠల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎల్. ఎన్.ఆజాద్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ విద్యార్థులకు చదువును దూరం చేసే కుట్ర పన్నుతుందన్నారు. ఇందులో భాగంగానే ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులు ఇచ్చి ప్రభుత్వ యూనివర్సిటీలను మూసివేసే కుట్ర కేసీఆర్ ప్రభుత్వం చేస్తుందన్నారు. అందులో భాగంగానే స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ పై చదువుకునే విద్యార్థులకు స్కాలర్షిప్స్ విడుదల చేయకుండా వారిని పై చదువులకు వెళ్లనీయకుండా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3500 పై కోట్ల రూపాయల స్కాలర్షిప్,రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉందన్నారు. కరోనా పేరుతో 5000 కు పైగా వచ్చే స్కాలర్షిప్ 2500 వరకు తగ్గించడం సిగ్గుచేటన్నారు. రవాణా చార్జీలు, పరీక్ష ఫీజులు, అడ్మిషన్ ఫీజులు దృష్టిలో ఉంచుకుని స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ పెంచాల్సిన ప్రభుత్వం ఉన్నవాటిని తగ్గించడం హేయమైన చర్య అన్నారు. స్వరాష్ట్రం ఏర్పడితే విద్యా వ్యవస్థను ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని చెప్పిన కేసీఆర్ నేడు విద్యా వ్యవస్థను పూర్తిగా ప్రైవేటైజేషన్ చేస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ తన అనుచరులకు ఇష్టానుసారంగా యూనివర్సిటీలను,విద్యాసంస్థలను ఎలాంటి సౌకర్యాలు లేకుండా, కనీస అవగాహన వారిని పెట్టి తప్పుడు పత్రాలతో అనుమతులిస్తూ విద్యను వ్యాపార కేంద్రంగా మార్చారన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ,రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు .లేనియెడల బహుజన ప్రజాస్వామ్య విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేసి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి జి. వి. ఎం. విఠల్, జిల్లా అధ్యక్షులు ఎంపీ. స్టాలిన్, కార్యదర్శి డి. నరేందర్, జాయింట్ సెక్రెటరీ భాస్కర్, ఉపాధ్యక్షులు సుదర్శన్, పట్టణ ఇంచార్జ్ వంశీ ,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ఎడపల్లి సూర్య ఆగస్టు5**

పన్నెండవ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా విఆర్‌ల సమస్యలు పరిష్కరించాలని వీఆర్ఏలకు సీఎం కేసీఆర్ కి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మండలంలోని రెవెన్యూ సహాయకులు రాష్ట్ర వీఆర్ఏ కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా వీఆర్ఏలకు పే స్కేల్ ప్రమోషన్స్, వారసుగులకు ఉద్యోగాల జీవోలను వెంటనే విడుదల చేయాలని, కోరుతూ నిరవధిక సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా విఆర్ఓల మండల ప్రధాన కార్యదర్శి నిరడి రమేష్ మాట్లాడుతూ శాసనసభ నిండు సభలో సెప్టెంబర్ 9,2020 తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసెంబ్లీలో రెవెన్యూ చట్టం చేస్తున్న సందర్భంగా వీఆర్ఏలకు పేస్కేల్ , ప్రమోషన్స్ కల్పిస్తామని, ప్రగతి భవన్లో ఫిబ్రవరి 24, 2017 న వీఆర్ఏలకు రెగ్యులరైజ్ చేస్తానని మాట ఇవ్వడంతో, గత 24 నెలల నుండి వీఆర్ఏలు, ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని, పేస్కెల్ అమలు చేస్తే అర్హత కలిగిన వారికి పదోన్నతులు కల్పించి,,ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు వస్తుందని ఆయన తెలిపారు. ఈ



కార్యక్రమంలో వీఆర్ఏల సంఘ అధ్యక్షులు కుంట అబ్బయ్య,, ఉపాధ్యక్షులు నాగరాజ్, కోశాధికారి బోదు సావిత్రి,. కార్యవర్గ సభ్యులు మోహన్,, సాయిలు, భూమయ్య, శ్రావణ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి దళిత మోర్చా శిక్షణ తరగతులు ప్రారంభం



**ఎల్లారెడ్డి, సూర్య**

ఈనెల ముడు రోజుల పాటు 5.6.7 తేదీలలో హైద్రాబాద్ లోని అన్నాజీ గూడలో రాష్ట్రస్థాయి దళిత మోర్చా అధ్యక్షలు కొప్పు భాషా ఆధ్వర్యంలో, శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు,రాష్ట్రంలోని అన్ని జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు,జిల్లా ఇంచార్జీలు పాల్గొన్నట్లు ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ ప్రస్తుత దళితమోర్చ రాష్ట్ర పబ్లిసిటీ కో కన్వీనర్ నిర్మల్ జిల్లా ఇంచార్జి బత్తిని దేవేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతులకు ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ ప్రస్తుత దళితమోర్చ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ పాఠశాలలో ఘనంగా వరలక్ష్మి వ్రతాలు

**రాజంపేట : సూర్య**

రాజంపేట మండలం లో కొందిమంది మాత్రమే చేసే వరలక్ష్మి వ్రతం నేడు ప్రతి ఇంటా నిర్వహిస్తున్నారు. పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం వరలక్షమి వ్రతం చేస్తారు. లక్ష్మి రూపాలు 8 అందులో వర లక్షిమి పూజ శ్రేష్టమని పురాణాలు తెలియచేస్తూ ఉన్నాయి. విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో చేస్తే విశేషఫలితాలు ఉంటాయి. కేవలం స్త్రీలకు మాత్రమే పరిమితం అయిన వ్రతం. ఈ వ్రతం లో భర్తలు ఉండాలనే నియమం లేదు. దక్షిణ భారత దేశం లో ఈ వ్రతం వేరు వేరు పద్ధతుల్లో అనుసరిస్తారు లక్ష్మి అంటే ద్రవ్యం అనే అపోహలో ఉంటారు. సకల సంపదలు ఆరోగ్యం, ఉత్తమ సంతానం, గృహం లో శాంతి, పంటలు బాగా పండలని ముక్యంగా స్త్రీలు సౌభాగ్యం కోసం ఈ వ్రతం నిర్వహిస్తారు. భృగు మహర్షి చేసిన ప్రార్థన లతో లక్షమిని సంతానంగా పొంది వేంకటేశ్వరుని సతిగా అవుతుంది. బ్రహ్మ, విష్ణువు, మాహేశ్వరులు శక్తి సంపన్నుడు అయిన వరం పొందింది. చారుమతి దేవి తన సుమంగలి కోసం చేసిన కృషి కి లక్ష్మిమి దేవి స్వయంగా కలలో వచ్చి వరలక్షమి వ్రతం చేయుమని చెప్పినట్లే పురాణాలు తెలియచేస్తూనే ఉన్నాయి తెలంగాణలో వరలక్షమి ప్రసిద్ది చెందింది. ఇ రోజు ఇల్లు శుభ్రం చేసుకుని లక్ష్మి దేవి ఫోటో పెట్టుకొని పిండి తో ముగ్గులు పెట్టి, రవి చెంబు, లేదా ఇత్తడి చెంబు పై బురుతియ్యని కొబ్బరి కాయ పెట్టి కనుములు ఉంచడం అనవాయితి, తోరణం కట్టడం, దారం ఉండే తో 9 ది కానీ 5.9 దా రాలు కట్టి దానికిపూలు పెట్టడం జరుగుతుంది అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి గణపతి పూజ తో ప్రారంభం చేసి, సంకల్పం



చెప్పుకొని, 5 మంగళహారతులు కర్పూరహారతి తో ఇస్తారు. చివరగా శతమనవాలి చదివి ఉత్తర పూజ కరిష్యే అని ఇష్టకార్య మనోకార్య సిద్ధిరాస్తూ అంటూ అక్షితలు వేసి, నైవేద్యం పులిహొరా సిరా, పాయసం పులిహొరా పెట్టి కొలుస్తారు. తర్వాత ముత్తైదువులకు పసుపుబొట్లు ఇవ్వడం అనవాయితీ అంతిమంగా మోక్షం ఇమిడి సర్వశ్రేయస్సు ఇమిడి ఉంది ఈ వ్రతం శ్రీరస్తు శుభం హస్తూ అంటూ అక్షితంలు వేసి, నైవేద్యం పెట్టి భక్తులు కొలిచారు ఈ కార్యక్రమంలో శ్రీ శారద శిశు మందిర్ లో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతం లో పాల్గొన్నరూ మరియు.టి చర్చ్ విద్యార్థులు ఉపాధ్యాయులు పండరి.రజిని.సుష్మిత. సోనీ ప్రియా. సమీరా. భారతి.తదితరులు పాల్గొన్నారు.

# 12వ రోజుకు చేరుకున్న వీఆర్ఏల సమ్మె



**బిక్కనూరు, సూర్య:**

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏలు చేస్తున్న సమ్మె శుక్రవారం 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మెట్టు రవీందర్ మాట్లాడుతూ వీఆర్ఏలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో మిలిటెంట్లు తరహా ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అంజన్న,అసోసియేషన్ అధ్యక్షడు చిరంజీవి,కామారెడ్డి,ఎల్లారెడ్డి అధ్యక్షులు ధార సాయిలు,కాశిరములు,కామారెడ్డి డివిజన్ కార్యదర్శి రాజు,కోశాధికారి ధర్మపురి, కార్యవర్గ సభ్యులు రామస్వామి,సిద్దరాములు, దళిత శక్తి ప్రోగ్రాం జిల్లా అధ్యక్షుడు అరవింద్,మండలంలోని విఅర్ఎలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుల మహాధర్నా

**ఎల్లారెడ్డి, సూర్య**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నీ మున్సిపల్ కార్యలయం ముందు టీపీసీసి నాయకులు రేవంత్ రెడ్డి ఆదేశానుసారం పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్ సిలిండర్ల ధరలు తగ్గించాలని,కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం,లు చేస్తున్న అధిక ధరలు,పెట్రోల్, డీజిల్ ధరల పై కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాధర్నా నిర్వహించారు.మహా ధర్నా లో కెద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నారనీ ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జీ కోఆర్డినేటర్ ఒడ్డేపల్లి సుభాష్ రెడ్డి అన్నారు. అనంతరం పెరిగిన పెట్రోల్ డీజిల్,నిత్యవసర ధరలు నిరసిస్తూ ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడి,ముఖ్యమంత్రి, కేసీఆర్ ,థిష్టి, బొమ్మలను,దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ,కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జనర్ధన్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు హాఫీజ్ ,ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

**దోమకొండ సూర్య**

. దోమకొండ మండలం అంచనూరు గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం జడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద లు భూమి పూజ చేశారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ప్రత్యేక చొరవతో ఎన్.ఆర్ ఇజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నూతన భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వ విప్ కృషి చేస్తున్నారని వారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బురాని సమత స్వామి గౌడ్, ఎంపీటీసీ సభ్యులు దోర్నాల లక్ష్మి లక్ష్మణ్, సొసైటీ చైర్మన్ నాగరాజు రెడ్డి, ఉపసర్పంచులు జనగామ నరేష్, గజవాడ శ్రీకాంత్, గ్రామ కార్యదర్శి రాజశేఖర్, వార్డు సభ్యులు, స్థానిక టిఆర్ఎస్ నాయకులు పందిరి సంజీవరెడ్డి, పంతులు గారి నర్సింలు, రఘురాం మల్లేశం, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# 7న ఎస్సై ఉద్యోగానికి ప్రీ ప్రిలిమినరీ పరీక్ష

**ఆర్మూర్ ప్రతినిధి (సూర్య)**



సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధపడుతున్న అభ్యర్థులు ఈనెల 7వ తేదీన జరిగే ప్రీ ప్రిలిమినరీ పరీక్ష ఉంటుందని ఆర్మూర్ ఏసిపి ప్రభాకర్ రావు తెలిపారు. పరీక్షలు రాసే అభ్యర్థులు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం1:00 వరకు ఉంటుందని అన్నారు.ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల (జాతీయ రహదారి 63వ నెంబరు మెట్పల్లి వెళ్లే దారిలో) గలది.పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వెనుక గల సిద్ధార్థ డిగ్రీ కాలేజ్, అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పిప్పిరి వెళ్లే దారిలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా అభ్యర్థుల కోసం ఆర్మూర్ బస్టాండ్ పెర్కిట్ బస్టాండ్ నందు ప్రత్యేక బస్సులు ఆటోలు పరిమిత చార్జీలతో ఏర్పాటు చేయనైనట్లు చెప్పారు. సందేహాలు నివృత్తి కొరకు ఆర్మూర్, పెర్కిట్ బస్టాండ్లలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు ఎవరు ఎటువంటి సందేహాలు ఉన్నప్పటికీ హెల్ప్ డెస్క్ ల ద్వారా సహాయం కోరవచ్చని, దళారులను నమ్మి మోసపోవద్దని ఏసిపి సూచించారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ ప్రదర్శన గడువు పొడిగింపు

**-జిల్లా కలెక్టర్ భారతి హొళ్ళికేరి**



**మంచిర్యాల, సూర్య మేజర్ న్యూస్,**

వినూత్న ఆలోచనలతో ప్రజా ఉపయోగకర ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇంటింటా ఇన్నోవేటర్ గడువు ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి ఒక ప్రకటనలో తెలిపారు. ఆవిష్కర్తలు తాము చేసిన ఆవిష్కరణలను నిబంధనల మేరకు ఈ నెల 10వ తేదీ లోగా 9100678543 నంబర్కు వాట్సాప్ చేయాలని, అందిన ఆవిష్కరణలలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసిన ఈ నెల 15వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం సందరరేగా ప్రదర్శించడం జరిగిందని, ఈ అవకాశాన్ని ఆసక్తి గల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సమాజంలో నెలకొన్న నమస్యలను నూతన, వినూత్న ఆలోచనతో పరిష్కార మార్గం చూపే విధంగా ఆవిష్కరణలు రూపొందించి ఆవిష్కర్తలు గుర్తింపు పొందాలని తెలిపారు.

## లోక్ అదాలత్ లో అధిక కేసులు
# పరిష్కారమయ్యేలా చూడాలి

**-సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ కుమార్**

**లక్షెటిపేట సూర్య మేజర్ న్యూస్**

కోర్టు పరిధిలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉండి ఇరువైపులా రాజీపడే అవకాశం ఉన్న అత్యధిక కేసులు లోక్ అదాలత్ లో పరిష్కారం అయ్యేలా



చూడాలని లక్షెటిపేట సీనియర్ సివిల్ జడ్జి ఉదయ్ కుమార్ న్యాయవాదులకు సూచించారు. లక్షెటిపేట అడీషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాలులో శు క్రవారం జాతీయ లోక్ అదాలత్ పై న్యాయవాదులు పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జడ్జి మాట్లాడుతూ ఈనెల 13న న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నందున పెండింగ్ ఉన్న కేసులు అధికసంఖ్యలో పరిష్కారం జరిగేలా చూడాలని న్యాయవాదులను పోలీస్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి పి.లక్ష్మణాచారి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పాల్ సుధాకర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్ ఉపాధ్యక్షుడు గాండ్ల సత్యనారాయణ ఏజీపీ జి.పద్మ సీఐ కరీముల్లా ఖాన్ లక్షెటిపేట, హాజీపూర్ దండేపల్లి జన్నారం మండలాల ఎస్సై లు చంద్రశేఖర్ ఉదయ్ కిరణ్ సాంబమూర్తి సతీష్ న్యాయవాదులు రాజేశ్వరరావు అక్కల శ్రీధర్ ఎన్.రవీందర్ ఆవునూరి సత్తయ్య సత్యాగౌడ్ ఎస్ కె తాజోద్దీన్ రెడ్డిమల్ల ప్రకాశం కుడెల్లి అశోక్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న
# చిన్నారికి ఎల్ ఓ సి మంజూరు

**-ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య**

**బెల్లంపల్లి,ఆగస్ట్ 5,సూర్య మేజర్ న్యూస్:**

ఇటీవల కారు అదుపుతప్పి ప్రమాదానికి గురై అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నెన్నేల మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన స్వాతి చికిత్స నిమిత్తం 4,00,000 లక్షల రూపాయల ఎల్‌ఓసిని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మంజూరు చేయించి హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి శుక్రవారం చెక్కును అందించారు. స్వాతి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యాన్ని అందించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కోరారు. మెరుగైన వైద్యానికి సహాయం అందించేందుకు ముందు ఉంటానని తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. భరోసాను ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట నాయకులు సింగతి శ్రీనివాస్ ఉన్నారు.



చెక్కును అందజేస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా

**మంచిర్యాల సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్ర ప్రభుత్వం పెంచిన నిత్యవసర ధరలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల ఐబీ చౌరస్తాలో భారీ ధర్నా జరిగింది. శుక్రవారం ఏఐసిసి, టీపీసీసీ ఇచ్చిన పిలుపు, మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు ఐబి చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ సారద్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. మాజీ మంత్రి బోడ జనార్ధన్, మాజీ ఎమ్మెల్యే సంజీవరావు తోపాటు జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు, మహిళ నేతలు పాల్గొన్నారు. ఈ సందరరేగా డీసీసీ అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నడ్డివిరిచేలా ధరలు పెంచుతుందని ఆరోపించారు. నిత్యవసర సరుకులు మొదలుకొని పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెంచిందని ఆమె ధ్వజమెత్తారు. చివరకు చిన్న పిల్లలు రాసుకునే పెన్సిల్, ఏరేజర్ ధరలు కూడా పెంచారని ఆమె మండిపడ్డారు. సామాన్యులు తిరోగమనంలో పయనిస్తుండగా నరేంద్ర మోడీ మిత్రుడు అదాని మాత్రం ప్రపంచ కుబేరుల జాబితాలో చేరిపోయాడని ఆమె అన్నారు. రాష్ట్రంలో కూడా తెలంగాణ ప్రభుత్వం సామాన్యులకు ఆర్థిక భారం కలిగించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆమె అభియోగించారు. విద్యుత్ చార్జీలు పెంచడం వల్ల



సామాన్యులకు శిరోభారంగా మారిందని ఆమె తెలిపారు. వరదల వల్ల నష్టపోయిన బాధితులను, రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్లనే గోదావరి తీర లోతట్టు ప్రాంతాలు నీటిమడుగుతున్నాయని ఆమె తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీగా అవినీతి జరిగిందని సురేఖ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించిన కలెక్టర్

**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్**

భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి ఐన సందర్భాన్ని పురస్కరించుకుని వజ్రోత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్,ఆదిలాబాద్ లో శుక్రవారం రోజున అధికారులు,ప్రజాప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించి భారత స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని,జాతీయ జెండాను విధిగా ప్రతి ఇంటిపై ఎగురవేసి ఆదిలాబాద్ జిల్లా ప్రజలంతా జాతీయ ఐక్యతను చాటి,ప్రతి ఒక్కరు దీనిలో భాగస్వాములుకావాలని,ఈ నెల 8 వ తేది నుండి 21 వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించే వివిధ వజ్రోత్సవ కార్యక్రమాల్లో అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు,ఈ కార్యక్రమములో జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్,జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ రిజ్వాన్ బాషా,జడ్పీ సి.ఈ.ఓ గణపతి, డి.ఆర్.డి.ఏ పి.డి కిషన్ మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ప్రాజెక్టుపై హైకోర్టు జడ్జితో విచారణ జరపాలి

**మంచిర్యాల సూర్య మేజర్ న్యూస్,**

కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులో ఎత్తిపోసిన నీళ్ళ కంటే పారబోసిన నీళ్ళే ఎక్కువ అని ప్రాజెక్టు ఇంజనీర్ చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నష్టంపై ప్రజలతో కలిసి పోరాటం చేసి ముంపు ప్రాంతాలను కాపాడుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు రిటైర్డ్ ఇంజనీర్లు, మేధావులు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు ప్రభుత్వ పరిహారం చెల్లించాలి

**మంచిర్యాల సూర్య మేజర్ న్యూస్,**

మంచిర్యాల పట్టణంలో ఇటీవల వరద ముంపుకు గురైన ఎన్టీఆర్ నగర్ లో శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి ఏళ్ళు వరదల వల్ల జరిగిన నష్టాన్ని ఆయన పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరదలు వచ్చి మూడు వారాలు దాటిన ఇప్పటి వరకు ప్రభుత్వం నష్టంపై సర్వే చేయలేదన్నారు. బాధితులకు ఒక్క రూపాయి కూడా పరిహారం అందలేదని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే దివాకర్ రావు, ప్రభుత్వ అధికారులు బాధితులను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వరద బాధితులకు రూ. 10 వేలు నష్ట పరిహారం చెల్లించాలని, జిల్లాకు రూ. 5 కోట్లు వరద ప్యాకేజీ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రియుడి కోసం ప్రియురాలి మౌనపోరాటం

## -ఇల్లు వదిలి వెళ్ళిన ప్రియుడి తల్లిదండ్రులు
## -14 రోజులుగా ప్రియుడి కోసం ఎదిరిచూపులు

**ఇచ్చోడ సూర్య మేజర్ న్యూస్**

ప్రేమించి పెళ్లి చేసుకుని సమాజములో ఆదర్శవంతంగా బతుకుతున్నవారు కొందరైతే,ప్రేమ వ్యవహారం బెడిసికొట్టి పరువు హత్యలు,జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యలు చేసుకునే వారు మరికొందరు,కానీ పై వాటికి భిన్నంగా ఒక యువతి ఆత్మ స్థైర్యముతో 14 రోజులుగా ప్రియుడి రాకకోసం ప్రియుడి ఇంట్లో మౌనపోరాటం చేస్తున్న సంఘటన ఇచ్చోడ మండల కేంద్రములో జరిగింది, వివరాల్లోకి వెలితే నిర్మల్ జిల్లా కడెం మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన కుంటాల సుజాత,ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలానికి చెందిన అమ్మాయికి దగ్గరి బంధువు ఐన చందాల హరీష్ అనే వ్యక్తితో 2014 సంవత్సరం ఆసుపత్రి విషయమై హైదరాబాద్ లో పరిచయం ఏర్పడి ప్రేమాగా మారి ఒకరినొకరు ఘాడంగా ప్రేమించుకున్నారు,తరువాత కాలంలో నాకు ఉద్యోగం వచ్చినకా మా తల్లిదండ్రులను ఒప్పించి పెళ్లి చేసుకుంటానని నమ్మ బలికి హైదరాబాద్ లో ఒకే రూమ్ లో సహజీవనం చేశాడు హరీష్ అను వ్యక్తి,2016 లో హరీష్ చెల్లెలు పెళ్లి అయిన పిమ్మట సుజాత తనను పెళ్లి చేసుకోవాలని అడుగగా ఏదో ఒకటి చెపుతూ తన మాటను దాటవేశాడు, చివరికి ఎంత ప్రయత్నించినా నిన్ను పెళ్లి చేసుకోను అంటూ ప్రియుడు ఖరకండిగా చెప్పడముతో చేసేది లేక గత సంవత్సరం నవంబర్ నెలలో కడెం పోలీస్ స్టేషన్‌లో సుజాత కేసు పెట్టినప్పటి హరీష్ పెళ్లికి అంగీకరించకపోవడముతో చివరికి పోలీసులు కేసు కూడా నమోదు చేశారు,ఒక వైపు కేసు నమోద్ ఐన, పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించి నచ్చ చెప్పి ఎంత ప్రాధేయపడిన వినక పోవడముతో తనకు న్యాయం చేసి తనను పెళ్లి చేసుకోవాలని వేసుకుంటూ గత 14 రోజుల నుండి ఇచ్చోడ మండల కేంద్రములోని ప్రియుడి ఇంట్లో మౌన పోరాటం చేస్తూ,అధికారులు,పెద్దలు కల్పించుకుని తనకు న్యాయం చేసి తన జీవితాన్ని నిలబెట్టాలని వేడుకుంటుంది సుజాత,ఒక వైపు తను మౌనపోరాటం ప్రియుడి తలకిదండ్రుల ఇల్లు వదిలిపెట్టి పోవడం,ప్రియుడు రాకపోవడం కొసమెరుపు.

# మరమ్మతులు పూర్తి చేయాలి ఎమ్మెల్యే దివాకర్ రావు

**కడెం, సూర్య మేజర్ న్యూస్,**

కడెం ప్రాజెక్టు గేట్లకు ఈనెల 25 లోగా మరమ్మతు పనులు పూర్తి చేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, గెజిటెడ్ అధికారుల సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్ నాయక్ సూచించారు.



శుక్రవారం సాయంత్రం వారు కడెం ప్రాజెక్టు గేట్లకు చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. కడెం ఆయకట్టు రైతుల పొలాలకు సాగునీటిని అందించాల్సిన అవసరం ఉన్న ద ృష్ట్యా ఈనెల 25 లోగా ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు పూర్తిచేసి నీటిని నిల్వ చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కడెం జడ్పీ కో ఆప్షన్ సభ్యులు రఫీక్ అహ్మద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయిని మంగ, మైనార్టీ మండల అధ్యక్షులు మహమూద్, ఉప సర్పంచ్ ఎండి. అజాం, అధ్యక్షులు కే. రవి, తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రారంభం

**మంచిర్యాల సూర్య మేజర్ న్యూస్,**

జిల్లా కేంద్రంలో శుక్రవారం హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ప్రారంభించారు. ఈ సందరరేగా మార్కెట్ ఏరియాలో పండ్ల బండికి జాతీయ జెండా కట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఇంటి పై ఆగస్ట్ 13 నుండి 15 వరకు జాతీయ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో బీజేపీ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# మండలంలో పర్యటించిన జే సి

**జన్నారం ఆగస్ట్ 05 సూర్య మేజర్ న్యూస్**

జన్నారం మండలంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సుదాకర్ నాయక్ పర్యటించారు. శుక్రవారం రోజున మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సుదాకర్ నాయక్ మండలంలోని రాంపూర్ గ్రామంలో ఆకస్మికంగా



పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న బృహత్ పల్లె ప్రకృతి వనం పనులు పారిశుధ్య పనులను అదేవిదంగా మన ఊరు మన బడి లో జరుగుతున్న పనులను పరిశీలించారు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అయన సూచించారు. అయన వెంట ఎం పి డి ఓ అరునారాని మండల పంచాయితి అధికారి రమేష్ మండల ఉపాది హామీ అధికారి రవిందర్ మండల విద్యాదికారి ఎం విజయ్ కుమార్ రాంపూర్ గ్రామ సర్పంచ్ తదితరులు ఉన్నారు.

# 12 వ రోజుకు చేరిన వి ఆర్ ఏ ల దీక్షలు సంఘిబావం తెలిపిన తెదేపా

**జన్నారం ఆగస్ట్ 05 సూర్య మేజర్ న్యూస్**

జన్నారం మండలంలో వి ఆర్ ఏ లు చేస్తున్న నిరవదిక దీక్షలు 12 వ రోజుకు చేరాయి. శుక్రవారం రోజున మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు గత 12 రోజులుగా చేస్తున్న వి ఆర్ ఏ ల దీక్షలకు మండల తెలుగుదేశం పార్టి అద్వర్యంలో సంఘిబావం ప్రకటించారు. ఈ సందర్భంగా టిడిపి ఆదిలాబాద్ జిల్లా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి



తాళ్ళపెల్లి రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి అసెంబ్లి సాక్షిగా రాష్ట్రంలోని వి ఆర్ ఏ లకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ప్రతిరోజు ప్రజలతో కలిసివుంటు ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలుపుతూ చాలిచాలని జీతాలతో కుటుంబ పోషణ చేసుకుంటున్న వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుల విజయ్ పార్లమెంట్ నాయకులూ పులిశెట్టి శ్రీనివాస్ మండల ఎస్సిసేల్ అద్యక్షులు గందం పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిలో నీరు నిలువ ఉండకూడదు మరి వీదిలో ఉండవచ్చా

**జన్నారం ఆగస్ట్ 05 సూర్య మేజర్ న్యూస్**

గ్రామాలలోని ఇండ్లల్లో నీరు నిలువ ఉండకూడదని అదికారులు ఇంటింటా ప్రచారాలు చేస్తున్నారు మరి వీదిలో నీటి నిలువల పరిస్థితి ఏమిటి అని మండల ప్రజలు అధికారులను ప్రజప్రతినిదులను ప్రశ్నిస్తున్నారు. ఇటివల కొన్ని రోజులుగా మండల పంచాయితి అధికారులు గ్రామా పంచాయితి అధికారులు మండల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ప్రజా ప్రతినిధులు మండలంలోని గ్రామాలలో తిరుగుతు ఇంటిలో నీరు నిలువ ఉండకూడదని వాటివలన దోమలు వ ృద్ధి చెంది ప్రజలు వ్యాదులబారిన పడే ప్రమాదం వున్నదని గ్రామ గ్రామాన ఇంటింటికి తిరుగుతు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు ఈ కార్యక్రమం చాలాబాగుంది కాని వీదులలో రోడ్లకు ప్రక్కన కాళీ ప్రదేశాలు ఉన్న ప్రతిచోట నీటి నిలువలు చాలా వున్నాయని వీటికి ఎటు పోయే దారి లేక ఎక్కడికక్కడ నిలిచి పోతున్నాయి వాటిని తీసేది ఎవరు అని మండల ప్రజలు అడుగుతున్నారు. ఈ నీటి నిలువలలో దోమలు వ ృద్ధి చెందవా వాటివల్ల ప్రజలకు వ్యాదులు రావా అని వారంటున్నారు. అధికారులు ప్రజప్రతినిదులు ఈ సమస్యను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# సమస్యలపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా

## -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాస్

**క్యాతనపల్లి, ఆగస్ట్ 4, సూర్య మేజర్ న్యూస్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో అనేక సమస్యలు ఉన్న నేపథ్యంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 8న మున్సిపాలిటీ కార్యాలయం ముందు ప్రజా సమస్యలపై ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాస్ అన్నారు. రామక ృషా?పూర్ పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాస్, ఇప్పకాయల లింగయ్య లు మాట్లాడుతూ మున్సిపాలిటీలో బ్యాంకుల ద్వారా ఆసరా పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరుగుతుందని అన్నారు. సుమారు 2150 మంది పెన్షన్ దారులు ఉండగా పోస్ట్ ఆఫీస్ ద్వారా పెన్షన్లు ఇవ్వడం



ఇబ్బందికరంగా తయారైందని పేర్కొన్నారు. పెన్షన్ల కొరకు వెళ్లి వ ృద్ధులు వికలాంగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కొత్త పెన్షన్లు రేషన్ కార్డులు మంజూరు చేయాలని మున్సిపాలిటీలో ఇండ్లు కొనుగోలు చేసుకున్న వాళ్ళ పేర్లు మార్పిడి చేసే అవకాశం కల్పించాలని అన్నారు. పలు ప్రజా సమస్యలపై ధర్నా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మున్సిపాలిటీలో గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలు పట్టించుకోకుండా సమస్యలను గాలికి వదిలేశారు అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంకటస్వామి, వనం సత్యనారాయణ ,మెట్టపల్లి కమలమ్మ, మారేపల్లి రవి, మోతే రాజలింగు ,దుర్గా, సత్తి, జంగపల్లి సత్యనారాయణ, శ్రీనివాస్,దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల శ్రేష్టతపై అవగాహన సదస్సు

**క్యాతనపల్లి, ఆగస్టు 5, సూర్య మేజర్ న్యూస్:**

తల్లిపాల శ్రేష్టత వారోత్సవాల సందరరేగా రామకృష్ణాపూర్ కాకతీయ కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల శ్రేష్టత అవగాహన వారోత్సవాల సందర్భంగా కాలనీలోని చంటి బిడ్డ తల్లులకు అవగాహన సదస్సు సింగరేణి హెల్త్ ఎడ్యుకేషన్ టీం వారు నిర్వహించినారు ఈ సదస్సులో సింగరేణి హెల్త్



ఆఫీసర్ డాక్టర్ పి. లోకనాథ్ రెడ్డి పసిబిడ్డ తల్లులకు తల్లిపాల విశిష్టత గురించి అవగాహన కల్పించినారు, బిడ్డ పుట్టిన గంటలోగా తల్లి ముర్రు పాలు కచ్చితంగా పట్టించాలి అని తెలియజేశారు, ఆరు నెలలు వరకు తల్లిపాలను బిడ్డకు ఇవ్వడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది, బిడ్డకు కనీసం రెండు ఏళ్ల వరకు ఆహారంతో పాటు తల్లిపాలను పట్టించాలి, తల్లిపాలు తాగిన పిల్లలు చురుకుగా ఆరోగ్యంగా ఉంటారు అని తెలియజేశారు, అంతేకాకుండా ఎటువంటి అనారోగ్య సమస్యలు రావు తల్లి పాలలో పుష్కలంగా విటమిన్లు ఉంటాయి, ఎటువంటి అంటూ వ్యాధులు సోకకుండా ఉంటాయి రోజుకు కనీసం ఎనిమిది సార్లు అన్న తల్లిపాలు పట్టించాలి, ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కలవల రామ్మోహన్ అంగన్వాడి టీచర్స్ సుజాత, విక్టోరియా, ఏఎన్ఎం మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**వేమనపల్లి , ఆగస్టు 5, సూర్య మేజర్ న్యూస్:**

వేమనపల్లి మండలంలోని క్యాతనపల్లి గ్రామానికి చెందిన వి.తారాభాయి కి 9,500/-, పి.శంకరయ్యకు 21,500/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్ శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పురాణం లక్ష్మీకాంత్ , నీల్వాయి మాజీ సర్పంచ్ రుద్రభట్ల లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ ఆకుల లింగాగౌడ్ , మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు హమీద్ ఖాన్ , నెండుగూరి చిన్నన్న , బొద్దున వెంకటేశం , నీల్వాయి 7వ వార్డు సభ్యులు కొప్పుల మధునయ్య , హనుమండ్ల సంతోష్ , టకిరే పున్నం , చల్ల శంకర్ , తైదల ప్రదీప్ , డొబ్బల రాజలింగు , ముఖ్య నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ ప్రిలిమినరీ రాత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

## - జిల్లా ఎస్పీ కె. సురేష్ కుమార్ ఐపిఎస్

**మేజర్ న్యూస్ ఆసిఫాబాద్ ప్రతినిధి**

పరీక్ష నిర్వాహక అధికారులతో జూమ్ యాప్ (ఆన్లైన్) లో ప్రత్యేక సమావేశం ఆగస్టు 7, ఆదివారం నిర్వహించబోయే ఎస్సై ప్రిలిమినరీ పరీక్షను పకడ్బంధిగా నిర్వహించాలని ఆసిఫాబాద్ జిల్లా ఎస్. పి కే.సురేష్ కుమార్ ఐపిఎస్ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్పీ జూమ్ యాప్ లో పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిండెంట్స్, అబ్జర్వర్లు, రీజినల్ కోఆర్డినేటర్స్ , పోలీస్



ఉన్నత అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. రీజినల్ కోఆర్డినేటర్ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఆసిఫాబాద్‌లో మూడు పరీక్ష కేంద్రాలు,కాగజ్ నగర్ లో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, మొత్తంగా 1492 మంది అభ్యర్థులు ప్రిలిమినరీ రాతపరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. చీఫ్ సూపర్డెంట్లు 6, అబ్జర్వర్లు 6,రూట్ ఆఫీసర్స్ 2, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్స్ 12, ఇన్విజిలెటర్స్ 63, బయోమెట్రిక్ సూపర్వైజర్ 1, పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వర్తిస్తారనీ ఎస్పీ తెలియజేశారు.ఎస్. ఐ ప్రిలిమినరీ పరీక్ష రాసే అభ్యర్థులకు సూచనలు తెలియజేసిన జిల్లా ఎస్.పి కె. సురేష్ కుమార్.

పరీక్ష వేళలు ఉదయం 10:00 నుండి మద్యాహ్నం 1:00 గం.ల వరకు నిర్వహించబడుతుందని,విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 9:00 గంల వరకే చేరుకోవాలి.ఉదయం 10:00 గం.ల తర్వాత పరీక్షా కేంద్రం గేట్లు మూసి వేయబడుతాయి.ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించరన్నారు. పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు, సెల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు, వాచ్లు, క్యాలిక్యులేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరని,అభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికెట్, పెన్ మాత్రమే తీసుకురావాలని, పరీక్ష కేంద్రంలో మొబైల్ ఫోన్స్ ఇతర ఎక్ట్రానిక్ పరికరాలు పెట్టుకోవడానికి ఎటువంటి సదుపాయాలు ఉండవని,అభ్యర్థులు తమ హాల్ టికెట్ పై పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అంటించుకొని రావాలన్నారు. లేనిచో పరీక్షకు అనుమతించరని, అభ్యర్థులు తమ హాల్ టికెట్ లో అన్ని వివరాలను సరి చూసుకోవాలని, హాల్ టికెట్ తో పాటు ఎటువంటి ఐడెంటిటీ ప్రూఫ్ల అవసరంలేదన్నారు. పరీక్షకు బయోమెట్రిక్ అటెండెన్స్ (ఆధార్ వేలి ముద్రలు) తప్పనిసరి. ప్రాథమిక పరీక్షకు బయోమెట్రిక్ వేలిముద్రల హాజరు నమోదు చేస్తారు. కాబట్టి మెహిందీ, టాటూలూ పెట్టుకోవద్దు. అభ్యర్థులు ఎగ్జాం విధి నిర్వాహణలో ఉన్నవారు తప్ప ఎవరినీ పరీక్ష మెయిన్ గేట్ దాటి లోపలికి అనుమతించబడరన్నారు.పరీక్షకోసం నిర్ధారిత వేళల్లో బిగ్గరగా "బెల్" కొట్టిస్తారు. ఇన్విజిలేటర్ అభ్యర్థులకు ప్రకటిస్తారు. ఓఎంఆర్ పత్రంలో వైట్నర్ ఉపయోగించరాదన్నారు.పరీక్ష ముగిసిన తర్వాత అందరి ఓఎంఆర్ షీట్స్ తీసుకున్నాక, అందరి బయోమెట్రిక్ అటెండెన్స్ పూర్తయ్యాకనే అందరూ అభ్యర్థులను ఒకేసారి బయటకు పంపిస్తారని అన్నారు.కోవిడ్ నిబంధనలు మేరకు విద్యార్థులు మాస్క్ ధరించాలి.సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అభ్యర్థులకు ఎస్పీ సూచనలూ చేశారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ అచ్చేశ్వరరావు, ఆసిఫాబాద్ డిఎస్పీ శ్రీనివాస్, కాగజ్ నగర్ డిఎస్పి కరుణాకర్, ఇతర పోలీస్ ఉన్నత అధికారులు, పరీక్షా కేంద్రాల ఛీఫ్ సూపరింటెండెంట్లు,అబ్జర్వర్లు, రూట్ అధికారులు పాల్గొన్నారు.

# మురళీగూడలో వైద్య శిబిరం

**పెంచికల్ పేట్, ఆగస్టు 05(సూర్య )**

మండలంలోని మురళీగూడలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పారు చేసిన వైద్య శిబిరంను సర్పంచి ఈశ్వరిబాయి ప్రారంభించారు. గ్రామంలో ప్రజలందరూ పరిసరాలను పరిశుబ్రాంగా ఉంచుకోవాలని అన్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారికీ వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పై అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధుల బారిన పడుకుండా ఉండాలంటే మన చుట్టూ ప్రక్కల ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రావిదాస్, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, ఏఎన్ఎం లక్ష్మి, సిబ్బంది ఉన్నారు.



# బృహత్ పల్లె ప్రకృతి వనాన్ని త్వరగా పూర్తి చేయాలి

**లక్షెట్టిపేట: సూర్య మేజా న్యూస్**

బ ృహత్ పల్లె ప్రక ృతి వనాన్ని త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలం లోని పోతపల్లి గ్రామంలోని బ ృహత్ పల్లె ప్రక ృతి వనం, సెగ్రిగేషన్ షెడ్, పిపివి శానిటేషన్ హెూమ్స్టేడ్ ప్లాంటేషన్ ను జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్



పరిశీలించారు.ఈ సందతరేగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనాలు మానవ మనుగడకు ఎంతో మేలు చేస్తుందని, ఈ ప్రకృతి వనాలు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, ఏపీఓ, ఎంపీ ఓ, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జూర్ లో ఘనంగా వరలక్ష్మి వ్రతం

**బెజ్జూర్,(సూర్య మేజర్ న్యూస్)**

బెజ్జూరు మండల కేంద్రంలో జిల్లాల సుధాకర్ గౌడ్ నివాస గృహంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రావణ



మాసంలో వచ్చే వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో చేసుకునే పండుగే వరలక్ష్మీ వ్రతం.ఈ సందర్భంగా మహిళలు వరలక్ష్మికి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు పెద్ద ఎత్తున వాహినాలు తీసుకున్నారు .

# జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుకు వినతి పత్రం ఇచ్చిన విఆర్ఏలు

**చింతలమానేపల్లి ,సూర్య మేజర్ న్యూస్**

మండల తాహాసిల్దార్ కార్యాలయం ముందు టెంట్ వేసుకొని శు క్రవారంతో 12 రోజులుగా సమ్మె చేస్తున్నారు, రిలే నిరాహారదీక్ష శిభిరం వద్దకు ముఖ్యఅతిథిగా వచ్చిన జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు విఆర్ఏ లు వినతి పత్రం ఇచ్చారు.విఆర్ఏ లు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ వీఆర్ఏ ల,జేఏసీ ల పిలుపుమేరకు మండలంలోని వీఆర్ఏ లు నిరవధిక సమ్మెకు దిగామని అన్నారు, స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి విఆర్ఏకు న్యాయం చేస్తానని ప్రకటించి,ఇప్పటి వరకు అమలు చేయకపోవడంతోనే ఈ సమ్మెకు దిగడం జరిగిందని అన్నారు.మా న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని అన్నారు.పభుత్వం స్పందించి మా డిమాండ్లను పరిష్కరించే వరకూ కూడా సమ్మె విరమించేది లేదని అన్నింటికీ సిద్ధమయ్యే సమ్మెకు దిగామనీ చెప్పారు, ప్రభుత్వం వెంటనే స్పందించి మాతో చర్చించి మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అప్పటివరకు ఎట్టి పరిస్థితుల్లోనూ సమ్మె విరమించమని తెలిపారు. డిమాండ్లు,వీఆర్ఏలు అందరికీ పై స్కేల్ వర్తింపజేయాలి,అర్హత కలిగిన వీఆర్యులందరికీ ప్రమోషన్లు కల్పించాలి,55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించాలి.నిరాహార దీక్ష పాల్గొన్న వీఆర్ఏలు.జలంధర్ , హరిదాస్ , బిక్షపతి,పత్రు, దాసురు,తిరుపతి,నానాజీ,కొండయ్య పాల్గొన్నారు.



# పోలీస్ కానిస్టేబుళ్ళకు హెడ్ కానిస్టేబుల్స్‌గా పదోన్నతి

**క్యాతనపల్లి, ఆగస్టు 5, సూర్య మేజర్ న్యూస్:**

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న నలుగురు కానిస్టేబుల్ లకు పదోన్నతి లభించడంతో బెల్లంపల్లి ఎసిపి ఎడ్ల మహేష్ ,



మందమర్రి సిఐ ప్రమోద్ రావుల చేతుల మీదుగా పదోన్నతి పత్రాలను అందుకున్నారు. పదోన్నతి పొందిన కానిస్టేబుళ్లు దుర్గ ప్రసాద్ గిరిబాబు రాజమౌళి బుగ్గల సంపత్ లు ఉన్నారు. హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన అనంతరం వారు మాట్లాడుతూ బెల్లంపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ సిఐ ప్రమోద్ రావు ల చేతుల మీదుగా పదోన్నతి పొందడం సంతోషంగా ఉందని విధుల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని అన్నారు.

# ఆసరా పెన్షన్ల కొరకై బయోమెట్రిక్ మిషన్లు ఏర్పాటు చేయండి

**క్యాతనపల్లి, ఆగస్టు 5, సూర్య మేజర్ న్యూస్:**

రామకృష్ణాపూర్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్లు తీసుకుంటున్న లబ్ధిదారులకు బయోమెట్రిక్ మిషన్ల ద్వారా పెన్షన్లు అందజేస్తున్నారు. ఎక్కువమంది పెన్షన్



దారులు ఉండడంతో బయోమెట్రిక్ మిషన్లు సరిపోకపోవడంతో సమస్య వస్తుందని గమనించిన ఒకటో వార్డు కౌన్సిలర్ పోగుల మల్లయ్య, రెండో వార్డ్ కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోస్టల్ సూపర్డెంట్ డిఆర్డిఏ పిడి శేషాద్రి కి చరవాని ద్వారా సమాచారం అందించగా మరో రెండు బయోమెట్రిక్ మిషన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. శుక్రవారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ లో వినతి పత్రం సైతం ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం రెండు బయోమెట్రిక్ మిషన్లు ఉండగా అదనంగా రెండు మిషన్లు రావడంతో పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వడం సులువు అవుతుందని కౌన్సిలర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు పిల్లి సతీష్, ఓదెలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**వేమనపల్లి , ఆగస్టు 5, సూర్య మేజర్ న్యూస్:**

వేమనపల్లి మండలంలోని క్యాతనపల్లి గ్రామానికి చెందిన వి.తారాభాయి కి 9,500/-, పి.శంకరయ్యకు 21,500/- రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్ శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పురాణం లక్ష్మీకాంత్ , నీల్వాయి మాజీ సర్పంచ్ రుద్రభట్ల లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ ఆకుల లింగాగౌడ్ , మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు హమీద్ ఖాన్ , నెండుగూరి చిన్నన్న , బొద్దున వెంకటేశం , నీల్వాయి 7వ వార్డు సభ్యులు కొప్పుల మధునయ్య , హనుమండ్ల సంతోష్ , టకిరే పున్నం , చల్ల శంకర్ , తైదల ప్రదీప్ , డొబ్బల రాజలింగు , ముఖ్య నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెసరుకుంట సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తాను

## -కలెక్టరేట్ కు వచ్చిన గ్రామస్తుల హామీ

## -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**ఆసిఫాబాద్ ,సూర్య మేజర్ న్యూస్**

దహెగాం మండలం పెసర కుంట గ్రామస్తుల సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు వినతి పత్రం అందించగా కొద్దిసేపు వారితో మాట్లాడి సమస్య తీవ్రత తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల సమస్య పరిష్కారం చేసేలా చూస్తానని తెలిపారు. పునరావాసం కల్పించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు. అంతకుముందు గ్రామస్తులు మాట్లాడుతూ గత నెలలో కురిసిన వర్షానికి పెద్దవాగు నీటితో గ్రామం పూర్తిగా మునిగిపోయిందని, దీనితో తామంతా రోడ్డున పడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో 190 కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. తామంత ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నామని తమను ఆదుకోవాలని కోరారు. కలెక్టర్ సాలకూలంగా స్పందించడం సంతోషంగా ఉందన్నారు. కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందించిన వారిలో గ్రామస్తులు శంకర్ స్వామి, నారాయణ, శంకర్, ప్రశాంత్ కుమార్, మల్లేష్, నాందేవ్, అనిల్, గణపతి, రాజేశ్వర్, శేఖర్ తో పాటు 100 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# జన్నారంలో కిడ్నాప్ కలకలం కూతుర్ని కిడ్నాప్ చేసిన తల్లిదండ్రులు

**జన్నారం ఆగస్టు 5 సూర్య మేజర్ న్యూస్**

జన్నారం మండలంలో కిడ్నాప్ కలకలం రేగింది సొంత కూతుర్నే కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించిన తల్లిదండ్రులు వారి బంధువులు చాకచక్యంగా వ్యవహరించి కిడ్నాప్ కథను సుఖాంతం చేసిన పోలీసులు 23 మందిపై కేసు నమోదు వివరాల్లోకి వెళితే జన్నారం మండలంలోని మొర్రిగూడ గ్రామానికి చెందిన కోట నాగేష్ సిద్దిపేట జిల్లాకు చెందిన గుర్రాల లక్ష్మి కొద్ది రోజుల క్రితం ప్రేమించుకున్నారు గత నెల 29న మండలంలోని పొనకల్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రేమ వివాహం చేసుకున్నారు ఈ విషయం తెలిసిన తల్లిదండ్రులు తమ బంధువులతో కలిసి ఈరోజు తెల్లవారుజామున మొర్రిగూడెంలోని కోట నాగేష్ ఇంటిపై దాడి చేసి అమ్మాయిని బలవంతంగా తీసుకొని వెళ్లినట్లు కోట నాగేష్ బంధువులు 100 ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు వెంటనే స్పందించిన స్థానిక ఎస్సై సతీష్ తమ సిబ్బందితో వాహనాలను వెంబడించగా దండేపల్లి మండలంలోని ముత్యంపేట సమీపంలో వారిని పట్టుకున్నారు వారిని స్థానిక పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు అమ్మాయి తల్లిదండ్రులతో పాటు వారి బంధువులు వారికి సహకరించిన 23 మందిపై కేసు నమోదు చేసినామని వారు ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు పెట్టకేలకు ఈ కిడ్నాప్ వ్యవహారం జన్నారంలో కలకలం రేపింది అమ్మాయి తల్లిదండ్రులకు సిద్దిపేట జిల్లా పరిసర ప్రాంతాల పెద్దపెద్ద రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు అధికార అనధికార వర్గాల వారు మద్దతు ఉన్నట్లు సమాచారం ఈ కేసు వ్యవహారం ఎక్కడికి వస్తుందో వేచి చూడాలి.

# పల్లె ప్రగతి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

**ఆదిలాబాద్ సూర్య మేజర్ న్యూస్,**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని జిల్లా అదనపు కలెక్టర్ రిజ్వాన్ భాషా అన్నారు. శుక్రవారం ఇచ్చోడ మండలం మాదాపూర్ లో జరుగుతున్న పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. మొక్కలను కాపాడి సంరక్షించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరా్ గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతి గురించి అడిగి తెలుసుకుని వంట గదిలో చేసిన వంటకాలను పరిశీలించారు. తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. పాఠశాలలో నిల్వ ఉన్న కోడి గుడ్లు, బియ్యం, వంట సామగ్రిని తనఖీ చేశారు. వర్షాకాలంలో ఫుడ్ పాయిజన్ రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ రిజిస్టర్లను, సెంటర్లో ఉండాల్సిన స్టాకును, పిల్లలకు అందిస్తున్న పౌష్టిక ఆహార నిలువలను పరిశీలించారు. పిల్లలకు మహిళలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాంప్రసాద్, మండల పంచాయతీ అధికారి రమేష్, మాదాపూర్ సర్పంచ్ ఖమర్ ఉనిసా మెరాజ్ అహేమద్, ఇచ్చోడ పంచాయతీ ఈవో సూర్య ప్రకాష్ లు పాల్గొన్నారు.



# మెస్సును సందర్శించిన ఆర్జీయూకేటి డైరెక్టర్

## -బాసర ట్రిపుల్ ఐటిపై అపోహలు సృష్టించవద్దు

## డైరెక్టర్ సతీష్ కుమార్

**బాసర సూర్య మేజర్ న్యూస్**

ఆర్జీయూకేటి బాసర విద్యావ్యవస్థ పై రకరకాల అపోహలు సృష్టిస్తున్న నేపథ్యంలో ఆర్జీయూకేటి సంచాలకులు ప్రో. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో



స్టూడెంట్స్ వేలారే ఆఫసర్స్ బృందం, అధ్యాపకులు శుక్రవారం మెస్లను సందర్శించి మెస్ స్టోర్ లలో వాడుతున్న వంటసామగ్రిని పరిశీలించి, భోజన నాణ్యత గురించి విద్యార్థులతో ముచ్చటించి వారితో భోజనం చేశారు. డైరెక్టర్ ప్రో. సతీష్ కుమార్ వెంట అసోసియేట్ డీన్ స్టూడెంట్స్ వేలారే ఆఫిసర్ డా.దత్తు,వార్డెన్లు, అధ్యాపకులు ఉన్నారు.నైట్ స్టడీ హోవర్స్ ను పర్యవేక్షిస్తున్న డైరెక్టర్ ప్రో. సతీష్ కుమార్ అకాడమీక్ హోవర్స్ పూర్తి కాగానే రాత్రి 8 గం నుండి 10 గం వరకు నైట్ స్టడీ హోవర్స్ విద్యార్థులకు నిర్వహించబడుతున్న నేపథ్యంలో నిర్వహణ స్థితిగతులను పర్యవేక్షిస్తున్నారు. పరిక్షలు సన్నద్ధమౌతున్న విద్యార్థులతో సబ్జెక్ట్ వారిగా సందేహాలను నివృత్తి చేసుకునే వీలుందని పేర్కొన్నారు. ఏవైన సమస్యలుంటే తనవద్దకు తీసుకోరావాలని చెప్పారు.

# ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితి కమిటీ ఏర్పాటు

**బెజ్జూర్ ,(సూర్య మేజర్ న్యూస్)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండల ఆదివాసి హక్కుల పరిరక్షణ సమితి కమిటీ ఏర్పాటు నూతనంగా శుక్రవారం ఏర్పాటయింది. గౌరవాధ్యక్షులుగా సకారం. అధ్యక్షులుగా కురిసింగ ఓం ప్రకాష్ ,ఉపాధ్యక్షులుగా ఎడ్ల మహేష్ ,సోయం చిన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆత్రం సాయి ,కోశాధికారిగా పంద్రం భిక్షమయ్య, సభ్యులుగా కోరితే తిరుపతి తో పాటు, మరో పదిమంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## మతసామరస్యానికి ప్రతీక

# మొహర్రం పండుగ

## -బోథ్ శాసనసభ్యులు రాథోడ్ బాపురావు

**బోథ్ సూర్య మేజర్ న్యూస్**

మొహారం పండుగ మతసామరస్యానికి ప్రతీక అని బోథ్ శాసనసభ్యులు రాథోడ్ బాపురావు అన్నారు,శుక్రవారం రోజున తాంసి,తలమడుగు మండలాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు,తాంసి బి గ్రామములో 5 లక్షల రూపాయలతో నిర్మించిన సవార్ల బంగ్లాను ప్రారంభించి,తాంసి పోలీస్ స్టేషన్ ను సందర్శించి శాంతిభద్రత విషయాలను అడిగి తెల్సుకున్నారు,అటు పిమ్మట తలమడుగు మండలం ఉంబుడం గ్రామములో మరో 5 లక్షల రూపాయలతో నిర్మించిన సవార్ల బంగ్లాను ప్రారంభించారు,ఎమ్మెల్యే మాట్లాడుతూ మొహారం పండుగ సందర్బంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని,కుల మతలకతీతంగా నిర్వహించే ఈ పండుగ మతసామరస్యానికి ప్రతీక అని,హస్సేన్ హుస్సేన్ దయతో ప్రజలందరు సుఖశాంతులతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు,ఈ కార్యక్రమములో తలమడుగు ఎంపీపీ మంజుల శ్రీధర్ రెడ్డి,జడ్పీటీసీ రాజు,కన్వీనర్ అరుణ్ కుమార్,వైస్ ఎంపీపీ మంచు రేఖరఘు,మాజీ కన్వీనర్ కృష?,తలమడుగు కన్వీనర్ తోట వెంకటేష్,స్థానిక సర్పంచ్ నరసిములు,రైతు బంధు అధ్యక్షులు గోక జీవన్ రెడ్డి,సొసైటీ ఛైర్మెన్ ఎల్మా శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్లా,శాస్త్రి,మగ్గిడి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

# ఎస్సై పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని పెంబి పోలీస్స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న జాదవ్ లక్ష్మణ్ ను కులం పేరుతో దూషించి, అతనిపై దాడి చేసిన పెంబి ఎస్సైపై చట్టరీత్యా చర్యలు తీసుకుని, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్కు న్యాయం చేయాలని శుక్రవారం లంబాడి జేఏసీ ఆధ్వర్యంలో డిఎస్పీ జీవన్ రెడ్డికి వినతి పత్రం సమర్పించినారు. హెడ్ కానిస్టేబుల్ కు న్యాయం చేయని



పక్షంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్, లంబాడీ జేఏసీ నాయకులు నేతావత్ రాందాస్, జాదవ్ రామ్ కిషన్ నాయక్, జాదవ్ వెంకట్రావు, బానావత్ రామారావు, రాథోడ్ రాజేందర్, జాదవ్ అశోక్ , ధారావత్ రవీందర్, జాదవ్ రవీందర్, డాక్టర్ బాబులాల్, రాథోడ్ రోహిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల తీరుపై సభ్యుల అసహనం

## - అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతోనే మండల అభివృద్ధి

## - మండల సర్వసభ్య సమావేశంలో జడ్పీ వైస్ ఛైర్మన్ కోనేరు కృష్ణారావు

**చింతలమానేపల్లి,సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ డుబ్బుల నానయ్య అధ్యక్షతతో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జడ్పీ వైస్ ఛైర్మన్ కోనేరు కృష్ణారావు పాల్గొన్నారు.మిషన్ భగీరథ, విద్యుత్, వ్యవసాయ, ఉపాధి హామీ, విద్యా శాఖ, ఇతర శాఖల అధికారుల పనితీరు పట్ల సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఏ గ్రామానికి సరిగా మిషన్ భగీరథ ద్వారా మంచి



నీరు అందడం లేదని ఆయా గ్రామాల సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే వ్యవసాయ అధికారుల పని ఏ మాత్రం బాగాలేదని ఇప్పటికీ అర్హులైన కొందరు రైతులకు రైతు భీమా, ఈ కేవైసీ చేయించలేదని జడ్పీ వైస్ ఛైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రణవెల్లి గ్రామంలో స్థంభం నెలకొరిగి నెల రోజులు గడిచినా పట్టించుకోవడం లేదని సర్పంచ్ సోమేశ్ సుభ దృష్టికి తెచ్చారు. అలాగే రాత్రి వేళలో విద్యుత్తు విపరీతంగా కోత పెడుతున్నారని, చాలా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని పలువురు సర్పంచులు సభ దృష్టికి తేగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అధికారులు ఎందుకు కరెంట్ కట్ చేస్తున్నారని జడ్పీ వైస్ ఛైర్మన్ విద్యుత్ అధికారులను ప్రశ్నించారు.పాఠశాలలో ఉపాధ్యాయులు సమయ పాలన పాటించడం లేదని సభ్యులు పేర్కొనడంతో పాటు వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ మెంబెర్ సిద్ధిఖ్, జడ్పీటీసీ దుబ్బుల శ్రీదేవి, తహసీల్దార్ మునావర్ షరీఫ్, ఎంపీడీఓ మహేందర్, ఇతర అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

